ఆంధ్రభూమి వివిధవార్తాసంపుటి

ఆదివారం 29-1-1967

డాక్టర్

ప్రకృతి ప్రశాంతంగా ఉంది అప్పుడప్పుడే మేల్కాంచిన పక్షులు తమ ఆహారాన్వేషణకై తమగూళ్లను సంతానాన్ని వదిలి వాటికి ధైర్యం చెప్పి బయలు దేరాయి. అప్పటికప్పుడే చీకటిని వెలుతురు కప్పేస్తున్నది కష్టజీవులు తమతమ పనులకు బయలుదేరారు. వారికి రాత్రి లేదు, పగలు లేదు, పండగలు లేవు పబ్బాలు లేవు, సంతోషము లేదు, దుఃఖము లేదు, వీరేసినలైన కష్టజీవులు. చెట్ల ఆకుల మీద మంచు బిందువులు పడి మెరుస్తున్నాయి. వాటి శాఖలకి మొగ్గలు చలించి విచ్చుకోటానికి సిద్ధంగా వున్నాయి. తెల్లవారుతుంది ప్రొద్దుగూకుతుంది, ఇది ప్రకృతి యొక్క లక్షణం, మన కొరకు ఒక రోజు తిరగమన్నా, ఒకరోజు ముందుకుపొమ్మన్నా అది మన మాట వినకుండా ఇది మా డ్యూటీ అని నవ్వుకుటూ తమ పనిని కాము నిర్వహిస్తాయ్.

కానీ! తన బ్రతుక్కి ఒక దారంటూ లేదు, ఎవరి కొరకు తమ బ్రతకటం! ఏది చూచుకుని తాను సంతోషించడం! మనిషైన తర్వాత "వాది" అనే దొకటుంటుంది. కానీ, తనకి మాత్రం "వాది" అనే దానికి నోచుకోలేదు. వాది అని తనెప్పుడయితే అనుకుంటుందో. అప్పుడే ఆఁ! అది వాది అంటూ యింకొకరు తన్నుకు పోతారు. వాది అని పేరేదైతే అనుకున్నానో ఆ వస్తువుని. అది వాదురదృష్టం, ఒకరినని లాభం లేదు. ఇలాంటి వేళ వాలాంటి దురదృష్టవంతులకి ఒక పండగ వంటి రోజు. కొద్ది సేపన్నా అనుభవించినవి మరచిపోవచ్చు తల్లిఒడిలోని చిన్నపిల్లలా

రత్నప్రభ అందమైనదే కోలముఖం చిన్నమూతి, పెద్ద పెద్ద కళ్లు, కానీ, ఆ కళ్ల క్రింద ఎంత ఆవేదన దాగిఉందో ఆ దేవుడికే తెలియాలి ఎదుటివారు చూడగానే ఆకర్షించే 'పర్సనాలిటీ', కానీ ఆ 'పర్సనాలిటీ' వలన లాభమేమిటి? అందరూ మోసం చేయడమే. సన్నగాపొడవుగా ఎరగా వుండేరత్నలో అంతఆవేదన వుందంటే ఎవరూ నమ్మరు. బయటికికూడా అలా కనిపించదు.

"అమ్మా రత్నా!" అంటూ అన్నపిలిచిన కొద్దిసేపటివరకునినపడలేదు, కిటికీ దగ్గరనుచునిబయటి సౌందర్యాన్ని తిలకిస్తున్న రత్నకి పులికిపడి ప్రక్కకి చూచిన రత్నకి అన్నమురళి కనుపించాడు. అప్పుడే లేచినట్టున్నాడేమో మొహమంతా పీక్కుపోయినట్టుంది అన్నని చూస్తున్న రత్నకి జాలివేసింది.

"అన్నయ్యా! ఏమిటింత ప్రొద్దున్నే లేచావు ఏదన్నా పనిమీద వెళ్లాలా?"

"అవునమ్మా, కమల్ ఏదో వుద్యోగం ఉందనీ. అతను తనకు తెలుసనీ యివ్వాళ రమ్మన్నాడు. ట్రై చేస్తానన్నాడు. మన జీవితమే కష్టజీవితము. మనము పుట్టిందే యిందుకు. అనవసరంగా యింత చిన్నతనంలో నీకెన్ని కష్టాలమ్మా! నిన్ను చూస్తూవుంటే వాకెంత బాధగా వుందో చెప్పలేనమ్మా! హాయిగా సంతోషంగా ఉండవలసిన నీ బ్రతుకు యిలాఉందమ్మా. ఫరవాలేదు, ఎప్పటికైనా వాసరే నువ్వుఒకింటిదానివైతే చూచి సంతోషిస్తాను, పైన అమ్మ కూడాసంతోషిస్తుంది. ఫరవాలేదమ్మా, ఎప్పటికయినామనము బాగుపడతాము" అంటూ కళ్లొత్తుకున్నాడు మురళి.

"అన్నయ్యా! అంతబాధపడతావెందుకు, మనకొరకేకదా యీకష్టమంతా నా గురించి అంతబెంగ ఎందుకు? అమ్మ కిచ్చిన మాటప్రకారం చెల్లి నీ తమ్ముణ్ణి పైకి తీసుకురావలసిన బాధ్యత మన మీదుందికదా అన్నయ్యా వారి పని తరువాతేమనసంగతి అయినాయిప్పుడు మనకేమిటి తక్కువ? ఆ గొప్పవారి కన్నా వెయ్యిరెట్లు ఆనందంగా వున్నాము. ఈ జీవితమే సంతోషంగా వుందన్నయ్యా. మనము కేవలము వాళ్లిద్దరికొరకే పుట్టాము వాళ్ళు కాస్త పెద్దవాళ్లయి వాళ్ల కడుపునకు కాళ్లు సంపాదించుకునేంత పరిస్థితివస్తే, యికమనకికావలసిందేముందన్నయ్యా"

"అవునమ్మా అంతకన్నా కావలసిందేముంది! అయితె దేవుడి దయవల్ల యివాళ ఆ ఉద్యోగంవస్తె మనం చాలా అదృష్టవంతులం."

"మనకికాకపోతే మరింకెవరికి వస్తుందన్నయ్యా. నీకన్నా తెలివితేటలుగల వాళ్లెవరు? మనము ధనములో వెనకపడ్డాము కానీ, మనకేమిటన్నాయ్ తక్కువ?"

"అవునమ్మా! నీకు తెలిసిందితే డబ్బుతోనే వుంది యీ ప్రపంచం. డబ్బులేనివాళ్లు ఈ ప్రపంచంలో సకుపులతో సమానం. ఎవరినోటవిన్నా అదే డబ్బూ! డబ్బూ! డబ్బూ!!! ఒకటేపాట వాడు వెనక ఎన్ని ఘోరాలన్నా చెయ్యనీ ఎన్ని అత్యాచారాలన్నా చెయ్యనీ, ఏ విధంగానన్నా సంపాదించని వాడు డబ్బుకలవాడు అంటే దేవుడితో సమానం. ఇది ప్రపంచ లక్షణం నికర్థం కాదమ్మా!"

"ఈ బాధలన్నీ కొంచెంసేపు మర్చిపో అన్నాయ్! త్వరగా యెక్కడికో వెళ్లాళ్ళన్నావు తొందరగా వెళ్లు!"

"అప్పుడే పైమవ్వలేదులే! మాలనూ టర్ణ్ నూ తొందరగాపంపించు, ఇవ్వాళ వాళ్ల కాలేజీలో ఏదో ఉందన్నారు."

"అలాగే అన్నయ్యా!"

ఇదే పేదవాళ్లింట్లో నిత్యమూ జరిగేది

* * * *

మాలా! మీ అక్కయ్య ఉందా? అంటూ లోపలికి వచ్చాడు కమల్ బాబు

కూర్చోండి పిలుస్తాను. అంటూ కాలేజీకి తయారైన మాల మల్లీ లోపలికి వెళ్లింది అక్కయ్యా! నాకు పైమయింది నేవెళుతున్నా."

"అలాగే మాలా. కాలేజీ వదలగానే ఎక్కడికీ వెళ్లకుండా ఇంటికి వచ్చెయ్

పొందూరు మహేంద్రమణి

అంటూ చెల్లెలి వెనకే బయటికి వచ్చింది రత్నప్రభ.

"రత్నా! చాలా బిజీగావున్నట్లున్నావ్?"

'మా బ్రతుకే ఒక బిజీ. అంతకన్నా యింకొక బిజీయెందుకు?" అంది నిరాశగా ఎదురుగావున్న కమల్ బాబుతో.

నవ్వుతూ. 'ఇవాళేదో వేదాంతంలోకి దిగావన్నమాట! నువ్వెలావున్నా అందంగానే వుంటావునుమా! అవును కానీ నీకొక శుభవార్త చెప్పటానికి వచ్చాను, విని ఎంత సంతోషిస్తావో చూస్తా!..... మా నాన్న వాళ్లు నాకు పెళ్లిచెయ్యబోతున్నారు!"

అదిరిపడితలెత్తింది రత్నప్రభ. అదేదీ గమనించలేదు కమల్ బాబు." చూస్తా నెలతనేలావుంటుందో!"

"కమల్" బాధగా అరిచింది.

"ఏమయింది రత్నా? అంటూ ఆదుర్దాగా దగ్గరకి వచ్చాడు.

ప్రక్కకి అరుగుతూ. ఏమీకాలేదు. అక్కడే ఉండండి దగ్గరకురావద్దు."

"ఏమిటి రత్నా! ఇవాళిలా ఉన్నావు ఒంట్లో సరిగాలేదా? ఇప్పటి దాకా బాగా నేవున్నావే?"

"అవును. మీకిలాంటివేమి కనిపిస్తాయ్. ధనముంది కానీ తెలివిలేదు. ఇతరుల్ని మోసంచేయడం తెలుసుకానీ వాళ్ల మనుల్ని అర్థంచేసుకోలేరు. మీకు కావలసింది డబ్బు. అది తెలుసుకోలేకపోయాను. పిచ్చిదాన్ని. పువ్వుల్ని కోసేటప్పుడు పువ్వుక్రింద ముళ్లుంటాయని గుర్తించలేకపోయాను. గాజుముక్కల్ని చూచి రత్నాలని భ్రమపడడం నాదే పొరపాటు మీరు గొప్పవాళ్లు. మీరే దన్నా చెల్లుతుంది కానీ మాలాంటివాళ్లు ఎన్ని నీతులు చెప్పితే మాత్రం లాభమేమిటి?మీలాటివాళ్ల చెవులకొకొక్కప్పుడు నీతులు కూడా బూతులుగా వినిపిస్తాయి. మీరింత మోసం చేస్తారనుకోలేదు, కన్నెపిల్లని మోసంచేద్దామనుకున్నారా? నేను కొద్దిగా గట్టిదాన్ని కాబట్టి మీ మాయలోంచి తొందరగా బయటపడ్డాను. అదేయింకొక అమాయకురాలైతే సర్వనాశనమయ్యేది."

"రత్నా నువ్వెమంటున్నావో నాకసలర్థం కావడంలేదు. నిన్ను నేనే మి మోసంచేశానో వివరంగాచెప్పరత్నా?" అంటూ బ్రతిమిలాడాడు.

'అదే కమల్ మీలోవున్న లోపం ఎదుటివారి మనస్సు అర్థంచేసుకోలేరు. నేను మీమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాను, మీలో గొప్పతనమనే గర్వం లేదనుకున్నాను, కానీ యిప్పుడర్థమయింది యీ గొప్ప అనే వాళ్లందరూ ఒకే తెగవారని."

బాధగా, "ఏమిటి రత్నా! గొప్పా గొప్పా అని నా ప్రాణం తియ్యకపోతే ఒక్కసారే ప్రాణం తియ్యకూడదూ? నువ్వనుకునేభావంతో నిన్ను నేనెప్పుడూ చూడలేదు నన్ను నువ్వు తప్పర్థం చేసుకున్నావు అలా అనుకునేవుంటే నా పెళ్లని యివ్వాళ నీకు చెప్పకపోయేవాణ్ణి ధనమున్నవాళ్లందరికీ గర్వముంటుందనకోవడమే నీయొక్కతప్పు. అన్నింట్లో ముందంజ వేశావుకానీ,యీ ఒక్క విషయంలో ఓడిపోయావు. నిన్ను నేను వేరొకవిధంగా భావించాను, అది చెప్పితె నువ్వే బాధపడతావు. నేనిలా పైకి కనపడుతున్నానేకాని నా లోపల ఎంత ఆవేదన దాగివుందో చెప్తే నువ్వు ఆశ్చర్యపడతావు. ఇప్పుడు నాకున్న డబ్బు దేనికీ సహాయపడదు. డబ్బుంటే నాకెప్పటికీ విముఖత్వమే. కానీ నువ్వు నమ్మలేవు ఆ బలహీనత నీలో జీర్ణించి వుంది మిలాంటివాళ్లే ఏ చీకూచింతా లేకుండా హాయిగా జీవితం సాగిస్తారు తిన్నా తినకపోయినా. అందుకే నాకు నీతనాళ్లంటే మహాయిష్టం. నాళ్లల్లో పోవడమాలవ్యమైతే నా స్నేహితులంతా యింటికి పరుగెత్తుకువచ్చేవాళ్లు ఆ రోజుల్లో నా అంత రౌడీకాలేజీలోనే లేదు అంత పైలాపచ్చీసుగా ఉండేవాణ్ని. రౌడీ అంటే ఆడపిల్లల వెంట బడడంకాదు. ఆ పని నేను ఎప్పటికైనా చేయను. నాచిన్నప్పుడే మాఅమ్మచనిపోవడంచేత నాన్నగారు నన్నూ నా చెల్లినీ చాలా అల్లారు ముద్దుగా పెంచారు. మా చెల్లి అప్పుడు పదవక్లాసు చదువుతున్నది. నా చెల్లెలు మాత్రం నాలాగా చేసేదికాదు. చాలాశాంతంగా వుండేది అన్నీ ఆలోచించి మరిచేసేది. మా నాన్నగారికి నాకంటేకూడా మా చెల్లెలంటే చాలా యిష్టంగా వుండేవారు ఇలా జరిగిపోతున్నాయి రోజులు.

ఒకరోజు నేను కాలేజీకివెళ్ళి ఎదో అవసరముండి ఇంటికివెళ్ళాను చెల్లెలు స్కూలుకు వెళ్ళింది నేను నాగదిలోకి వెళ్లానుతొందరగా మా నాన్న గారి గదిలోనుండి ఒకఆడగొంతూ, ఒకమగగొంతూ వినబడుతున్నాయ్. ఆ మగగొంతైతే మానాన్నది రెండవది ఎవరిదా అని ఆలోచించాను. ముందెక్కడా విన్నట్లుకూడా గుర్తుతగలలేదు ఇక లాభంలేదని విన్నాను. లోపలినుండి ఈమాటలు వినబడుతున్నాయ్.

"కాంతా! నామాటవినివ్వుయిక్కడి నుండివెళ్ళు, లేకపోతే పనివాళ్ళతో గెంటించేస్తా" నాన్నగారికళ్లు నిప్పుల్ని రాలుస్తున్నాయ్ ఆవిడ కాళ్లా వేళ్లాపడి బ్రతిమాలుతున్నది" నాకు ఈఒక్కసహాయం చెయ్యండి! నేనింకెప్పుడూ మీసహాయంకోరను, మీపిల్ల చావు బ్రతుకుల్లో ఉంది. మిమ్మల్ని చూస్తానంటూ నాప్రాణం తిస్తున్నది నాకిడ్డనికాపాడండి తర్వాత నేనేమయినా నాకుఫరవాలేదు నాతల్లిని చూస్తూవుంటే నాకడుపు తరుక్కుపోతున్నది ఇంతమటుకు మీ గౌరవానికి భంగంరాకుండా ఉండాలనీ. మీ గౌరవమే దానిగౌరవమనీ. మిమ్మల్ని మామూలాన అగౌరవపరచవద్దనీ. ఎంతగానో అనుకుంది. పిచ్చితల్లి కానీ! యిప్పుడు మిమ్మల్ని చూడాలంటూ ఒకటే కలవరిస్తూంది. ఈనాఒక్కమాటా ఆలకించండి" అంటూ చెప్పుకుపోతున్న దామె కానీ నాన్నగారి మనస్సు కరగలేదు, అది రాయి. మనస్సుకాదు-ఎంతటి రాయన్నా ఆ క్షణంలో ఆవిడను చూస్తే కరిగిపోతుంది. కానీ నాన్నది

(మిగతా 4వ పేజీలో)

"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రకృతంతా దట్టమైన చీకటితో అలుముకొని ఉంది. ఎక్కడా రవంత కూడా వెలుగు కానరావటంలేదు. కళ్లు పొడుచుకొని ఎంత చూసినా అంతా చీకటే కనిపిస్తోంది డాబామీద నిలబడి పిట్టగోడమీద చేతులు వేసి చూస్తున్న మాధవ్ భవిష్యత్తు కూడా ప్రకృతిలాగానే అంధకారంగా ఉంది. తనకి కాస్త దూరంలో నిలబడినిశ్శబ్దగా రోదిస్తోంది అరుంధతి. సూర్యోదయమయితె ఈచీకట్లో విడిపోవచ్చు. కాని తమ బ్రతుకులో చీకటి తొలగిపోతు దా? తమ జీవిత సూర్యుడు ఉదయిస్తాడా? యిద్దరి మనసులోని ఆవేదన ఒకటే. ఒకరినొకరు ఎంత ఓదార్చుకున్నా ఆ వేదన తీరేదికాదు.

"ఊరుకో అరుంధతీ. మన బాధ ఎన్నాళ్ళు గడిచినా తీరేదికాదు. ఎందుకలా కుళ్ళిపోతావ్".

నిశ్శబ్దంగా కళ్ళుతుడుచుకుంది అరుంధతి. "ఎంతసేపలా చూసూ నిలబడతారు పన్నెండు గంటలయింది.లోపలికి వెడదాం. పదండి"

భార్యమాట కాదనలేక లోపలికి నడిచాడు మాధవ్. ఎక్కడ ఉన్నా అతని మనసంతా శూన్యంగా ఉంది. మంచం మీద పడుకుని ఎంతగట్టిగా కళ్లుమూసుకున్నా నిద్రాదేవత అతనినికరించనే లేదు. బోసివోయిన ఊయెల,ఊయెలలోని పసివాడు, పసివాడిని ఎత్తుకుని ఆడిస్తున్న తాతగారు అనుక్షణం కళ్ళముందే మెదుల్తున్నారు. జీవితం ఇంత క్షణభంగురమా? అయితె మానవులకీ మిడిసిపాటు ఎందుకో? తన ఆలోచనలకి నవ్వుకున్నాడు మాధవ్. తనకి కష్టం కలిగే వరకూ యిలాఅని ఎప్పుడైనాఆలోచించాడా? వివాహం జరిగి, తండ్రి అయినప్పటికీ ఉయ్యాలలోని పసివాడు తనకెలా కనిపించేవాడో తండ్రి తనను అలా చూసేవాడు. బాధ్యతారహితంగా భార్యతో పసిబాబుతో హాయిగా గడచిపోతున్న తన జీవితంఎందుకిలాఅయింది? భవిష్యత్తులో తల్లి, తండ్రి కాలేనినిర్భాగ్యులు తనూ, అరుంధతి. వరప్రసాదిగా ఉదయించిన తన బాబు అరువెలలైనా జీవించలేదు. ఆ షాక్ నుంచి తేరుకోకముందే మనవడిని చేరుకున్నాడు తండ్రి. తనకి బాధలు కలిగిం తరువాత కాని మనిషి ఎంత అల్పుడో, ఎంత నిస్సహాయుడో తెలియలేదు. ఆలోచనలలోనే నిద్రాదేవి అక్రమించటంతో తన బాధని కాసేపు మరచి నిద్రలోకి వొరిగాడు మాధవ్.

మరురోజు ఉదయాన్నే స్నానంచేసి కాసేపు పూజగదిలో గడిపి భగవద్గీత చదువుతోంది అరుంధతి ఆమెతోపాటు మనళ్ళాతి అన్వేషిస్తూ భగవద్గీతను అర్థంచేసుకోవటానికిప్రయత్నిస్తున్నాడు మాధవ్.

వరండాలో చప్పుడైంది. చదవటం ఆపి ఆసక్తిగా తలెత్తి చూసింది అరుంధతి. కాషాయ బట్టచుట్టుకుని ఎదురుగా నిలబడింది. భగవద్గీతను ప్రక్కన పెట్టి లేచివెళ్లి "అమ్మ" చేతులు పుచ్చుకొని తీసుకొచ్చి చాపమీద కూర్చో పెట్టారు అరుంధతి, మాధవులు

"అమ్మా"అంటూ బావురుమని చిన్న

సి. భారతి

పిల్లలా ఏడవ సాగింది అరుంధతి.

నిశ్శబ్దంగా కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు మాధవ్.

"అమ్మ" కన్నులోకూడా తడిమెదిలింది." ఊరుకోండమ్మా. బాబూ నీవు కూడా ఊరుకో నాయనా! ఎంతటి వాళ్ళకైనా దైవఘటనతప్పించసాధ్యం కాదు దైవలీలని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి" అంది అమ్మ.

"ఏంఅర్థంచేసుకోమమ్మా మాపరిస్థితి మీకు తెలియందికాదు. ఏఆశతో జీవించమమ్మా" అన్నాడు మాధవ్.

"మేమీబాధ భరించలేకుండా ఉన్నామమ్మా! దీనికి బదులు దేనిలో నైనా పడి చావటం మేలనిపిస్తోంది" అంది అరుంధతి.

అరుంధతి నోటిమీద చేయి వేస్తూ "అలాంటి మాటలనకుబిడ్డా! జీవితం దైవప్రసాదితం. దాన్ని నాశనం చేసే హక్కు మనకులేదు. చీకటిలో వెలుగు వెతుక్కుంటూ మనసావాచా సత్ప్రవర్తనతో కాలం గడపండి. మీ ప్రేమని, దయని దీనులమీద చూపండి. కులమత భేదము, వర్గ వైషమ్యమూ చూపకుండా ప్రవర్తించితే మీకు తప్పకుండా శాంతి లభిస్తుంది. మీరు దేనికోసం వాపోతున్నారో, ఏమి కావాలనుకుంటున్నారో అది తప్పక లభిస్తుంది" అంది అమ్మ.

పిల్లలు లేకుండా యేమీ, మోడు జీవితం గడపలేమమ్మా! దాని కోసం ఏమయినా చేస్తాను కాని మా కేదన్నా దారిచూపవా" అన్నాడు మాధవ్.

అమ్మమాట దైవవాక్కు. ఆమె ఎప్పుడూ శుభచింతనే చెపుతుంది. చిన్న నాట నుండి ఆమె కళ్లోకూడా ఎవరినీ ద్వేషించి ఎరుగదు కష్టాల్లో ఉన్నవారికి మంచి సలహాలనిస్తూ ఆమె ఎలప్పుడూ దైవ స్మరణచేస్తూ గడుపుతుంది. అందుకే ఆ వూరి వారందరికీ ఆమె మాటను పాటించటమే చాలా గౌరవం. అందరూ ఆమె మాటను పాటించటమే కాకుండా ఆమె మాట నిజమవుతుందనే నమ్మకంతో ఆమెను ఆరాధిస్తారు. ఆమె అందరికీ అమ్మే.

అమ్మ ఏం చెపుతోందోనని ఆదుర్దాగా చూసింది అరుంధతి.

"యిప్పుడు నేను చెప్పినవే మీరు ఆచరించండి. మీ వడిలోపాపలు పెరుగుతారు. మీకు శాంతి లభిస్తుంది. సంతోషంగా జీవిస్తారు." అంటూచేయెత్తి యిరువురినీ ఆశీర్వదించి "యిక వెళ్తానంటూ లేచింది అమ్మ.

చిరు సంతోష విపార విస్మయాలతో గడపదాటి వెళ్తున్న అమ్మను అనుమరుగయేంతవరకూ చూస్తూ నిలబడ్డారా దంపతులు.

"అమ్మ మాటల్లో సత్యముంది. మనకే విధంగా శాంతి లభిస్తుందో" భవిష్యత్తులో రవంత ఆశాకిరణం పొడసూపగా అంది అరుంధతి.

"శాంతి ఎలా దొరికితేనేమి? జీవితమంతా మన మిలాగే కృంగిపోము మాకు మనళ్ళాంతి ప్రసాదించు తల్లి." మనస్సులో నమస్కరించాడు మాధవ్.

"అమ్మగారూపనిమనిషి కావాలండి" అంటూ బక్క చిక్కిన ఒక స్త్రీ వచ్చి మొక్కలకు నీళ్ళు పోస్తున్న అరుంధతిని అడిగింది గత వాలుగు రోజుల నుండి మానివేసిన పనిమనిషి స్థానే కొత్త పనిమనిషి కోసం వెదుకుతున్న అరుంధతికి మొదట వెన్నెల్లో దొరికినట్లనిపించింది. కాని ఆ స్త్రీని చూడగానే నిరాశ పడిపోయి" ఇంత బక్కగా వున్నావు. నీవేం పని చేస్తావు? మాకు వద్దులే" అంది.

"అలా కాదమ్మగారూ. పనిచేయించి చూచుకోండి నచకపోతే అప్పుడే మానేసాను అదా స్త్రీ

"సరే అయితే ఉండేమెమ్మి టావు?"

"డబ్బేమొద్దండి నాకు కాస్త అన్నం పెడితే చాలు"

"అదేమిటి నీ కెవరూ లేరా"

"ఉన్నారండి నాలుగేళ్ళ కొడుకు మా ఇంట అయనాడు"

"సరే నీ యిబ్బంది గొడవ నాకెందుకు కాని ఈ పూట కాస్త పనిచేసి వెళ్ళు. రేప్రొద్దుటనుంచి తప్పకుండా మనే వచ్చి పని చేస్తుంది"మంది అరుంధతి

పని మనిషి సీత అరుంధతి యింట్లో పని చేస్తోంది. పని చేయడానికి శక్తిలేక పోయినా పొటాని కేమిటని ఆమె పరిస్థితి చూస్తే జాలి వేసేది అరుంధతికి'

ఒక భార్య ఉండగానే మళ్ళీ నీకను కట్టుకున్నాడు దాని శక్తి. యిటువంటి వాళ్ళు ఏ చట్టాన్ని లెక్కచేయరు. సరేకదా ఒక కొడుకు కలిగి మళ్ళీ భార్య గర్భిణీలో ఉండగా దాన్ని వదిలేసి పోయాడు. యింట్లో పస్తులు పడుకోలేక పనిలో చేరింది సీత. తన సంగతెలా ఉన్నా నిల్లాలి సంగతైనా చూడాలికదా!

సీత పరిస్థితి అర్థం చేసుకొని ఆమెకి పురుడొచ్చే సమయానికి సహాయం చేసి తన మానవ ధర్మాన్ని నెరవేర్చుకుంది అరుంధతి.

సీతకు మళ్ళీ కొడుకు పుట్టాడు. పిల్లవాడు చక్కనివాడైనా తల్లి బలహీనురాలవటంతో పోతపాలే కరణమయ్యాయి వాడికి. చంటివాడిని, పెద్దవాడిని ఒక చోట ఉంచి తన పనులు చూచుకునేది సీత. ఆ పని వాడిని చూసిన దగ్గరనుండి అరుంధతిలో తిరిగి మాతృప్రేమ మేల్కొని మనసంతా ఆ చంటివాడి మీదే ఉండేది. ఒక్కొక్కసారి సీతనడిగి వాడిని పెంపు తీసుకోవాలనే ఆలోచన కూడా వచ్చేది. కాని సీత తన బిడ్డని యివ్వదేమోనని సందేహం. పక్క పక్కాదులు కూడా తమ సంతానం చిన్న వయసులో ఉండగా ఎవరినీ దరిచేరనియవు. అలాంటిది సీత తన కొడుకుని యింకొకరికి యిస్తుందా. అయినా వాళ్ళ కులానికి తమ కులానికి మధ్య ఎంతో అంతరముంది. సాటి కులస్థుల పిల్లలని పెంచుకోవటాని కయితే మాధవ్ ఒప్పుకుంటాడేమో కాని సీత కొడుకుని పెంచుకోవటానికి యిష్టపడడేమో!

మనసులో ఒక ఆలోచన వస్తే అది కార్యరూపం ధరించే వరకు కొందరికి

(మిగతా 6వ పేజీలో)

ఎగుమతులు-జాతికర్తవ్యం

ఎగుమతులన్నవి మన దేశచరిత్రలో ఈ నాడు వహిస్తున్నంత ప్రాధాన్యాన్ని పొందుతున్నంత కీలకస్థానాన్ని ఇదివరకు ఎన్నడూ వహించలేదు.పొందలేదు. మన దేశంఎదుగుబొదుగులేకుండా ఉండిపోవటమో వృద్ధిలోకిరావటమో, ఎగుమతులనుబట్టే నిర్ణయమవుతుంది.

దేశంఆర్థికంగానూ సామాజికంగాను అభివృద్ధిచెందడానికి ఎగుమతులు ఎంతో కీలకమయిన స్థానాన్ని వహిస్తాయన్న సంగతినిగుర్తించే, మన పంచవర్షప్రణాళికలన్నిటిలోనూ. ఎగుమతులు త్వరత్వరగా పెరగవలసిన అవశ్యకతనుగుర్తించి

పనూభాయ్‌షా

(కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖా మంత్రి)

చెప్పడమూ ఎగుమతుల పెరుగుదలకు దోహదం చేయడమూ జరిగింది. మనకు రావలసిన విదేశీ మారకద్రవ్యాన్ని సాధ్యమైనంత హెచ్చుగా సమకూర్చుకోవటమే ఇక్కడ ప్రధాన లక్ష్యం. దేశంలో ఆర్థికాభివృద్ధి స్థాయి ఎక్కువవుతున్నకొద్దీ, మనం దిగుమతి చేసుకోవలసిన సరుకు సామగ్రులు కూడా పెరుగుతూ వచ్చాయి. మొదటి పంచవర్ష ప్రణాళికాకాలంలో, సాలీనా, మనం 728కోట్ల రూపాయల విలువగల సరుకులను దిగుమతి చేసుకుంటున్నదల్లా, రెండవ ప్రణాళికాకాలంలో పాలుపరి దిగుమతుల విలువ 976 కోట్ల రూపాయలకు పెరిగింది.

మూడవ ప్రణాళికాకాలంలో దిగుమతులవిలువ సగటున 1226 కోట్ల రూపాయల దాకా వెళ్ళింది. అయిదేళ్ళలో మన ఎగుమతులు కనక చెప్పుకోతగ్గంతగా పెరగనిపక్షంలో, ప్రణాళికా కార్యక్రమాలు చాలా కుంటుపడగలవని, మూడవ ప్రణాళికవల్ల వెల్లడి అయింది. ఈ వేర్వేరుఅంశాలనుదృష్టిలో ఉంచుకునే, మూడవ ప్రణాళికలో, దాదాపు 3800 కోట్ల రూపాయల విలువగల సరుకుసామగ్రులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాము. రెండవ ప్రణాళికలో సాలుసరి ఎగుమతుల విలువకంటె ఇది 150 కోట్ల రూపాయలు ఎక్కువ.

మూడవ ప్రణాళికలోని శ్రేయోభివృద్ధి కార్యక్రమాలు, జయప్రదంగా అమలుజరిగేట్లు చూసేందుకు మనం ఈ సవాలును ఎదుర్కోవలసి వచ్చింది. అందుకు తగిన కారణం లేకపోలేదు. 1951-52నుంచి ఒక దశాబ్దకాలంలో మన ఎగుమతులవిలువ దాదాపు 600 కోట్ల రూపాయలుగానే ఉండిపోయింది ప్రతి సంవత్సరమూ. అంచేత. ఈ పరిస్థితినిచక్కదిద్ది, మూడవ ప్రణాళికాలంలో మన ఎగుమతులను బాగా పెంచవలసిన అవసరం ఏర్పడింది. ఇందుకై ప్రభుత్వం రకరకాల చర్యలు తీసుకున్నది. వేర్వేరు దేశాలతో వాణిజ్యపు ఒప్పందాలను కుదుర్చుకున్నది. ఎగుమతిచేసే సరుకు సామగ్రులకు నిర్దిష్టమయిన ప్రమాణాలంటూ నిర్ణయించి, సరుకువాణ్యం, ఆయా ప్రమాణాలకు తగ్గకుండాఉండెట్టు శ్రద్ధ వహించింది. ఓడలకు ఎక్కించేముందు సరుకులను తనిఖీ చేయించింది. విదేశాలలో మనసరుకు చెలామణి అవడానికి గల అవకాశాలను పరిశీలించింది మన సరుకు సామగ్రులకు ప్రచారం కల్పించింది. మన ఎగుమతులన్నవి చిట్టచివరకు, వ్యవసాయ రంగంలో సరుకులమిగులు పైనా, పారిశ్రామిక అభివృద్ధి పైనా, విదేశాలలో పోటీచేసే మన సామర్థ్యంపైనా ఆధారపడతాయి కనక, రకరకాల వ్యవసాయ ఫలసాయాల ఉత్పత్తినీ, అటు పరిశ్రమలలో వస్తువుల ఉత్పత్తినీ సాధ్యమయినంత పెంచేందుకు కూడాతగుచర్యలుతీసుకోవటమయింది.

లక్ష్యానికి మించిఫలితాలు

ఈ రకరకాల చర్యలవల్లా, మన ఎగుమతులను, బాగా చురుకుగా, హెచ్చుగా జరపగలిగిన పరిస్థితి ఏర్పడింది. మూడవ ప్రణాళికాకాలంలో (1961-62నుంచి 1965-66 వరకూ) మన ఎగుమతుల మొత్తంవిలువ 3.812 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటె సాలీనా సగటున 760కోట్లరూపాయల విలువగల సరుకుసామగ్రులను ఎగుమతి చేయగలిగామన్నమాట. ప్రణాళికా లక్ష్యాన్ని మించే పని జరిగిందన్నమాట. రెండవ ప్రణాళిక అయిదు సంవత్సరాలతోనూకలిపి మన ఎగుమతుల విలువ 3.046 కోట్ల రూపాయలు మాత్రమే విదేశీ దురాక్రమణ మూలంగానూ, అపూర్వమయిన అనావృష్టి నేపథ్యమూ ప్రతిబంధకాలు ఏర్పడేటంతవరకూ, 1965-66దాకా, మన ఎగుమతులు అయేడాదాయేడుపెరుగుతూనేవచ్చాయి. 1965-66 లో వర్షాలు పడకపోవ

(మిగతా 6వ పేజీలో)

మాధుర్య జీవితానికి క్యాడ్‌బరీస్

మాధుర్యమైనవి మరియు ఆనందకరమైనవి. క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్‌లెట్ వలన గలిగే ఆనందాన్ని మీరు పొందగోరుతారు. ఎందుచేతనంటే, మంచి రుచి, విశిష్టమైన రుచి, అతి శుద్ధమైన పాల రుచి క్యాడ్‌బరీస్ కలిగియున్నది. ఇప్పుడే ఒక చాక్‌లెట్‌ను రుచి చూడండి. అది ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది.

Cadbury's MILK CHOCOLATE

ప్రతి చాక్‌లెట్ పాల యొక్క గుణములు గలిగినది.

ఈవారం గ్రహబలం

29-1-1967 నుండి 4-2-1967 వరకు

రచన, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్‌రోడ్. హైదరాబాద్-20 ఫోన్, 38115

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈవారంలోని ప్రథమార్థభాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగలదు ద్వితీయార్థభాగంలోకూడా ధనాదాయం బాగానే వుంటుంది కాని ఖర్చులు అధికంగా ఉండటంవల్ల డబ్బు నిలువచేసుకునేందుకు వీలుండక పోవచ్చు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూకూడా మీకు విజయాన్నే సాధించిపెట్టగల్గుతాయి మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు మనశ్శాంతినీ ఆనందోత్సాహాలనూ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ప్రథమార్థభాగంలో మీగృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారితో కలసి హాయిగాకాలాన్ని గడపగల్గటమూ సూచింపబడుతున్నాయి వారాంతంలో మాత్రం మీకుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగుముందు జాగ్రత్తలు తీసుకొనటం మంచిది. మొత్తంమీద ఈవారం మీరుఉత్సాహవంతులుగానే కనుపిస్తారని చెప్పవచ్చు ప్రథమార్థభాగంలో మీరు తలపెట్టిన కార్యకలాపాలు దిగ్విజయాన్ని సాధించగలవు. మీరు సహాయాన్నికోరిన ఉన్నత వ్యక్తులు మీకు తప్పక తోడ్పడుతారని చెప్పవచ్చు ఈవారంలో మీఆరోగ్యం సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2)

ఆర్థిక సంబంధమైన విషయాలలో మీకీవారం సామాన్యమైన తృప్తిని మాత్రమే కలుగజేయగల్గుతుంది. ప్రథమార్థభాగంలో మీరు యితరులకు కొన్ని బాకీలుతీర్చవలసి యుండటముచే కాని సరిగా సమయానికి మీ చేతికి డబ్బు అందక పోవటంవల్ల మీ మాట నిలువబెట్టుకొనలేక పోవడము జరుగవచ్చు. ద్వితీయార్థ భాగంలో మాత్రం పరిస్థితి కొంత అనుకూలంగా డండగలదు. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉండవచ్చు; కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ, యీ వారంలో లాభదాయకం కాజాలవు. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా బాగుండకపోవడంవల్ల మీరు వైద్యుల సలహా పొందవలసిన అవసరం ఉండవచ్చు. ద్వితీయార్థ భాగంలో మాత్రం మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతి నీయగలదిగానే వుంటుంది. ఈ వారంలోని ప్రథమార్థ భాగంలో మీరు తలపెట్టిన కార్యకలాపాలు విజయవంతం కాకపోయినప్పటికి మీరేమి విచారించవలసిన పనిలేదు. ద్వితీయార్థ భాగంలో మాత్రం మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోను ఏ కొంతయినా అభివృద్ధిని సాధించ గల్గుతారు. పది ఎలా వున్నా మీరే విషయంలోనూ, ప్రస్తుతంలో ఘన విజయాన్ని సాధించగలమని ఆశించి ప్రయోజనం వుండదు మీ ఆరోగ్యం విషయంలో మీరు తగు శ్రద్ధ వహించ వలసి యుంటుంది.

మిధునం

(మృగశిర 3,4, ఆర్ద్ర). పునర్వసు 1, 2, 3):-

మీరీవారంలో మీకు సంబంధించిన అన్ని విషయాలు సక్రమంగా కొనసాగింప గల్గుతున్నా పదోలోపం జరుగుతున్నట్లుగానే మీకులోలోపల దుఃఖము ఉండడం జరగవచ్చు మీ ఆరోగ్యంలో కొలదిలోపం కలగడంకానీ మీ ఉన్నతాధికారులలో ఏవైనా బేధాభిప్రాయాలు ఏర్పడే సూచనలు కనబడటంకాని మనస్సును కొలదిగా ఆందోళన పరుస్తాయి వాతావరణంలో మాత్రం మీ కేదైనా శుభవార్తఅందగలదీల్నున్నది. మీ కుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఆనందోత్సాహాలనూ అందజేయ గలదిగానే ఉంటుంది. కాని మీ పిల్లల ఆరోగ్యం విషయంలో మీరు తగు జాగ్రత్త తీసుకొనటం అవసరమే కాగలదు. ఈ వారపు ప్రథమార్థ భాగములోమీరుపదోరీతిగాకొంత డబ్బు సంపాదించటం జరుగగలదు. కాని అది మీ నిత్యావసరాలకు మాత్రమే సరిపోగలదిగా ఉంటుంది ద్వితీయార్థభాగంలో మీరు యితరులకు బాకీలు తీర్చ వలసి యుండటంచేత మీ వద్ద తగినంత డబ్బు లేకపోవటం మీ మనశ్శాంతి భంగం కల్గించవచ్చు మీవృత్తి, వ్యాపార ఉద్యోగాలలో ఏవోచిక్కులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకుసంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషనూ ఈవారంలో మీకు విజయాన్ని సాధించి పెట్టజాలవనే చెప్పాల్సి ఉంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పటంలో సందేహంలేదు. మీరు ఎదురుచూస్తున్న డబ్బు వారమధ్యంలో మీచేతికి అందుతుంది. అందువల్ల మీ కార్యక్రమాలన్నీ నిరాఘాటంగా సాగిపోగల్గుతాయని చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలో స్పెక్యులేషనులోను మాత్రం మీరు కొంత జాగరూకత వహించవలసి యున్నది. ఈ వారం మొత్తంమీద మీకు ఏ కొంతయినా అనుకూల ఫలితాలే కల్గుతాయని చెప్పగల వీలున్నది. మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ ఏకొంతయినా అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారని చెప్పటలో సందేహంలేదు. మీరీవారమంతా ఉన్నతస్థాయిగల వ్యక్తులతోకలసిమెలసి తిరుగుటలో ఉండటమూ, వారివల్ల అనేక విధాలుగా ప్రయోజనాన్ని పొందుతోండటము జరగగలదు. కాని నిర్విరామకృషి మాత్రం తప్పక పోవచ్చు. ఆరోగ్యం విషయంలో కూడా తగుజాగ్రత్త అవసరమే అవుతుంది. ఈ వారంలోని ఎక్కువభాగంలో మీ కుటుంబ వాతావరణం మీమనస్సుకు ఆనందోత్సాహాలను అందజేసేవిగానే ఉంటుంది. కాని మీ స్నేహితుల మాటలపై పూర్తిగా నమ్మకముంచి వ్యవహరించటం మంచిదికాదు.

కన్య

(ఉత్తర, 2, 3 4 హస్త, చిత్త 1, 2)

గతవారానికీ, ఈ వారానికీ పరిస్థితులలో ప్రత్యేకమైన మార్పేమీ ఉండక పోవచ్చు. ఈ వారం మీకు చాలా అనుకూలమైనదని కానీ, ప్రతికూలమైనదని కాని మీరు చెప్పలేక పోతారు. అందుచేత మీకు సంబంధించిన విషయాలలో గొప్పవిజయాన్ని సాధించ గలవనే ఆశలు పెట్టుకొనవసరంలేదు. ఈ వారంలో మీరు ఆరోగ్యం విషయంలో కూడా తగుజాగ్రత్త వహించవలసి యుంటుంది. మీరీ వారంలో మీ మాటలలోనూ, చేతులలోనూ, ఎంతో జాగ్రత్తగా ఉంచేతప్ప మీ బంధుమిత్రులకు అసంతృప్తి కల్గకుండా ఉండలేరు. ఈ వారంలో మీకు మీమిత్రులతోగానీ మీకుటుంబమందలి వ్యక్తులతోగానీ బేధాభిప్రాయాలు ఏర్పడగల వీలున్నది. కాని పరిస్థితులన్నీ అంత్యాన మీకేఅనుకూల ఫలితాల నీయగలుగుతాయని ఆశించవచ్చు. ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలా సంతృప్తి నీయగల్గుతాయని చెప్పే సావకాశం లేదు. కాని దినాభావం కారణంగా మీ కార్యకలాపాలు నిలుపుదల చేయబడటంమాత్రం జరగదు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధించబడగలుతుంది. కోర్టుకు సంబంధించు విషయాలు, స్పెక్యులేషన్ ఈ రంగంలో లాభదాయకం కాజాలవనే చెప్పాలి ఉంది.

తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ, 2, 3)

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఆనందోత్సాహాలనుఅందజేయగలదిగానే ఉంటుంది వారమధ్యంలో మీరు మీ బంధుమిత్రులతో నా విహార యాత్రగా వెళ్ళగల సావకాశం ఉంది. కాని మీ పిల్లల ఆరోగ్యం విషయంలో మాత్రం తగుముందు జాగ్రతలు తీసుకొనవలసిన అవసరం ఉంటుంది. ఈ వార మధ్య భాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగలదు. ఈ వారపు ఆద్యంతాలలో మీరు అధికంగా ధన వ్యయం చేయవలసిన అవసరం ఉండవచ్చు. అయినప్పటికీ మీరీ వారాంతానికి ఏకొంతయినా నిలువచేసుకోగలుతారనే నిశ్చయంగా చెప్పవచ్చును మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ వారమధ్యంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి. ప్రస్తుతకాలం మీకన్ని విధాలా అనుకూలమైనదేనని చెప్పడంలో సందేహం ఏమాత్రం లేదు. కాని మీరీ వారమధ్యలోమాత్రమే మీ కార్యకలాపాలలో విజయాన్ని సాధించగల్గుతారు. మీరీ వారంలో చేసే ప్రయాణాలు మీకు ఉత్సాహాన్ని కలుగజేయుటమే కాక లాభదాయకంగా కూడా ఉండగలదు. మీ ఆరోగ్యం ఈ వారంలో తృప్తికరంగానే ఉంటుంది

వృశ్చికం

(విశాఖ, 4. అనూరాధ, జేష్ఠ)

ఈ వారం గడచిన వారంకంటె ఎంతో మెరుగైనదిగా ఉంటుందని చెప్పగల వీలున్నది. మీరు తలపెట్టిన కార్యకలాపాలలో చాలాభాగం ఈ వారంలో విజయవంతం కాల్గుతాయి. మీరీ వారంలో కొంతమంది ఉన్నతస్థాయిలో గల వ్యక్తులతో పరిచయాన్ని సాధించుకొనటం వారు మీకు అనేక విధాల సహాయ పడటము మీరు చూడగలుతారు. ఈవారంలో మీఆరోగ్యం తృప్తికరంగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులూ, మీకుటుంబమందలివ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యకలాపాలన్నిటిలోనూ మీకు తోడ్పడగల్గుతాయని చెప్పటంలో సందేహంలేదు. కాని మీరు మీపిల్ల ఆరోగ్యవిషయంలో మాత్రం తగు ముందుజాగ్రతలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. మీ ఆర్థిక పరిస్థితిని గూర్చి మీరీ వారంలో ఏమాత్రము చింతించవలసిన పనిలేదు. ఈ వారపు అధ్యంతాలలో మీకు అధికమైన మొత్తాలలో ధనలాభాన్ని పొందగల్గుతారు. కాని ఈ వారమంతా మీరు అధికంగా ధనవ్యయం చేయవలసిన అవసరం ఉండటంవల్ల మీరీ వారంలో ఏమాత్రమూ నిలువచేయలేకపోవచ్చు. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషన్‌ని ఏకొంతయినా మీకు విజయాన్నే సాధించిపెట్టగలవు.

ధనుస్సు

(మూల, పూర్వాషాడ, ఉత్తరషాడ 1)

మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం యిప్పుడు చాలా బాగా ఉంటుందని చెప్పవచ్చు. అందువల్ల మీకు మీ కుటుంబ సంబంధమైన సంబంధమైన విషయాలను గూర్చి ఎక్కువగా ఆందోళన చెందవలసిన అవసరం ఉండదు. మీరు తలపెట్టిన కార్యకలాపాలన్నిటిలోనూ మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలివ్యక్తులూ మీకు తగు సహకారాన్ని అందజేయ గల్గుతారు. అందువల్ల మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ ఆనందోత్సహాలనూ అందజేయ గల్గుతుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుందని చెప్పటంలో సందేహంలేదు. అందువల్ల మీరీ వారంలో తప్పక ఏకొంతయినా మీ భవిష్యదవసరాలకోసం నిలువ చేసుకొన గల్గుతారు. మీరు యితరులకు చెల్లించవలసిన బాకీలు తప్పక చెలించగలరు. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగములలో త్వరితమైన అభివృద్ధి సాధింప బడుతుంది. స్పెక్యులేషన్ ఈ వారపు ప్రథమార్థ భాగంలో మాత్రమే మీకు విజయాన్ని సాధించిపెట్టగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలలో చాలా జాగ్రతఅవసరం. మొత్తం మీద ఈ వారమంతా మీరు ఉత్సాహవంతులుగానే కనబడతారని చెప్పవచ్చు. మీ కార్యకలాపాలలో కాస్తాకొంగా కొన్ని ఆటంకాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి మీరు విజయవంతులు కాగలరు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4. శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది కాని ప్రథమార్థ భాగంలో మీరు ఎదురుచూచిన డబ్బు మీచేతికి అందకపోవటమూ మీరు కొలదిగాడబ్బు యిబ్బందికి గురికావటము తప్పక పోవచ్చును. కాని ద్వితీయార్థ భాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందటమూ తద్వారా మీ నిలువలు వృద్ధిచెందటమూ జరుగగల వీలున్నది మీ వృత్తి, వ్యాపారఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషన్‌కూ, ఈ వారపు ద్వితీయార్థభాగంలో మాత్రమే మీకు విజయాన్ని సాధించిపెట్టగలవు ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీకు అనుకూల పరిస్థితులు ఏర్పడక పోవచ్చును, అందువల్ల మీరు కొలదిగా ఆందోళన చెందటము జరుగవచ్చును. ఈ సమయంలో మీకుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కల్గటంలో వారిమధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటంగాని జరిగి మీ మనశ్శాంతి భంగం కల్గించగల సూచనలు కనబడుతున్నాయి. ద్వితీయార్థ భాగంలోమాత్రం మీ కుటుంబ వాతావరణం మీకన్నివిధాలా సుఖసంతోషాలను అందచేయగల్గుతుంది. మీరు తలపెట్టిన కార్యకలాపాలు కూడా ద్వితీయార్థ భాగంలోనే విజయవంతంకాగలుతాయి. ప్రథమార్థంలో మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్తపడటం అవసరం.

కుంభం

(ధనిష్ఠ 3. 4, శతభిషం, పూర్వాభాద్ర. 1, 2, 3.)

ఈ వారాంతంవరకూ మీ మీరు కార్యకలాపాలలో విజయాన్ని సాధించలేక పోవచ్చును. మీరు ఏపని ప్రారంభించినా ఏవో ఆటంకాలే ఎదురుకావటం మీరు చూస్తుంటారు. మీరీ వారంలో ఎవరితో ఏవిధమైన సంప్రదింపులు జరిపినా చాలా జాగ్రత్తవహించి యుండడమే అవసరం. యాత్రవారికరాలవల్ల మీశరీరానికి హానికలుగకుండానూ. మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ జాగ్రత్తపడటకూడాఅవసరమేకాగలదు మీగృహంలో మీకు విశ్రాంతిలభిస్తుంది. ఏదోతీవ్ర ఆలోచనలకు చోటివ్వడంచేత విశ్రాంతిలేకుండా ఉండటం, మీరుచూడ గల్గుతారు. మీకుటుంబమందలి వ్యక్తుల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటం. కానివారి ఆరోగ్యంలో లోపంకల్గిడం కాని మీమనస్సుకు కొంత ఆందోళనను కల్గించవచ్చు వారాంతంలో మాత్రం మీ కుటుంబవాతావరణం మీకు మనశ్శాంతినీయగల్గుతుంది. ఈ వారంలో మీఆర్థిక పరిస్థితి మీకంతసంతృప్తి నీయజాలదనే చెప్పాల్సిఉంది అంతేకాక మీ రీవారంలో ధనలోపంవల్ల కొంత యిబ్బంది పడటంకూడా జరగవచ్చు. మీవృత్తి, వ్యాపార ఉద్యోగాలలోఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ. యీ వారంలో విజయవంతం కాజాలదనే భావించవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో మీ కుటుంబవాతావరణం మీకు ఎంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ గృహానికి అతిథులు విచ్చేయడమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించడమూ జరుగగలవు. ద్వితీయార్థ భాగంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్త పడడం అవసరం. మీ ఆర్థిక పరిస్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రం చింతించవలసిన పనిలేదు. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీరుఆర్థికమైన మొత్తాలలో ధనలాభాన్ని పొందగలుతారు. కాని, మీరు మీ చేతిలో నున్నడబ్బుకు విలువైన వస్తువుల కొనుగోలు కొరకు ఖర్చుచేయడం వల్ల మీరు ప్రత్యేకంగా నిలువచేయగలిగేదేమీ ఈ వారంలో లేక పోవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. స్పెక్యులేషనూ. కోర్టుకు సంబంధించిన విషయాలలో ఈ వారపు ప్రథమార్థ భాగంలో మాత్రమే మీకు విజయాన్ని సాధించిపెట్టగల్గుతాయి. మీరీ వారంలో ముఖ్య కార్యకలాపాలు తలపెట్టుకున్న వాటిని ప్రథమార్థ భాగంలోనేఘనంగాచేయ ప్రయత్నించడం మంచిది. తదుపరి దినాలు కూడా అనుకూలమైనవే. అయినప్పటికీ మీరా సమయంలో మీ కార్యకలాపాలలో విజయాన్ని సాధించలేకపోవచ్చు.

ఆర్థికాభ్యున్నతి సాధనలో తోడ్పడేచిన్న చిన్న సంఘాలు

బ్రిటన్‌లోని ఇతర పరిశ్రమలలోపాలను ఎత్తిచూపించే "కొరడాలు"గా బ్రిటిష్ పత్రికలు చాలా సంవత్సరాలు వ్యవహరించినవి. ఈవారు "కొరడా" ఇతర పరిశ్రమల చేతులలోకి మారినది. కొరడా దెబ్బ చురుకుతనం ఎటా వుంటుందో పత్రికలకు ఇప్పుడు తెలుస్తున్నది

వాణిజ్య ప్రకటనల రూపంలో పత్రికలకు వచ్చే ఆదాయం, ప్రభుత్వ ఆర్థిక స్తంభన విధానం పరిణామంగా తగ్గింది పలితంగా నిర్వహణ మరియు పెట్టుబడుల లోపాలను పత్రికలు సహించలేని పరిస్థితి ఏర్పడినది. అంతటితో వూర్తి కాలేదు ఈ కరడు పత్రికల నిర్వహణ, పనిముట్ల యేర్పాటును ఆర్థికాభ్యున్నతి సంఘం అజమాయిషీ చేస్తున్నది బ్రిటన్‌లో చిన్న చిన్న ఆర్థికాభ్యున్నతి సంఘాలూ కలిసి చేయవలసిన ఏర్పాట్లను సూచించడం యీ సంఘాలు చేయవలసిన పని.

దేశమంతటిలో ఆర్థికాభ్యున్నతి కృషిని ప్రోత్సహించే జాతీయార్థికాభ్యున్నతి మండలిని బట్టి ఈ సంఘాలకు "లిటిల్ నెడ్డీ" అనే పేరు వచ్చినది జాతీయార్థికాభ్యున్నతిమండలిని రెండున్నర సంవత్సరాల కిందట యేర్పడినది. వెంటనే దానికి "నెడ్డీ" అనే పేరు వచ్చినది. అటుతరువాత విడి విడిగా పరిశ్రమల స్థితిని పరిశీలించే సంఘాలు ఏర్పడిన తరువాత దీనిని "బిగ్ నెడ్డీ" అన్నారు

స్వరూపం

ఈ సంఘాలన్నింటి స్వరూపమూ సంఘాలను "చిన్న నెడ్డీలని" అంటున్నారు.

లోపాలను సరిదిద్దే కృషి

బ్రిటన్‌లోని మొత్తం శ్రామికులలో అయిదింట మూడు వంతులను నియమించే పరిశ్రమల అధిపతులు గత రెండున్నర సంవత్సరాలు [illegible] 20 శాతాన్నున్నతి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగినది. సామర్థ్యాన్ని ఎక్కువ చేయడానికి గల అవరోధాలను గుర్తించి వాటిని తొలగించడానికి అయా సంస్థల యజమానులూ, ప్రభుత్వమూ, కార్మిక సంఘాలూ కలిసి చేయవలసిన ఏర్పాట్లను సూచించడం యీ సంఘాల పని.

శిక్షణ యేర్పాట్లు

పైన పేర్కొనిన రంగాలలో కనబడే పారిశ్రామిక శిక్షణ శిక్షణఏర్పాట్లను ఒక పద్ధతిలో పరిశీలించే పారిశ్రామిక మండలు లున్నవి వలి వారికి సరయిన శిక్షణ ఇప్పించని సంస్థలనుంచి కొంత డబ్బు వసూలు చేస్తుంది ఈ మండలులు పరిశోధనల సంగతిని కూడా ఇతర సంఘాలు చూస్తున్నవి.

అంతమాత్రాన లోపాలను పలుగు లోకి తీసుకు రావడానికి పేలుగా పైన పేర్కొనిన రంగాలను "లిటిల్ నెడ్డీలు" అజమాయిషి చేయరాదనేదేమీ లేదు. కార్మికులను పలిధంగా ఉపయోగించుకొనడం, లేదా ఉపయోగించుకొనక పోవడమనేది అయా సంస్థల మీదనే ఆధారపడి ఉంటుంది. కళ్ళుమూసుకుని, అట్టే శ్రమను పడకుండా పరిశ్రమను నిర్వహిం చాలనే దృష్టిగల వారు కాక ఉన్న పరిస్థితులనుండి వీలైనంత మంచి ప్రయోజనాన్ని సాధించాలనే దృష్టిగలవారు సంస్థలను నిర్వహించినప్పుడు మాత్రమే ఆర్థిక వ్యవస్థ నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుంది.

ఇంత సూక్ష్మంగా నిర్వరించిన ఈ సూత్రం- ఆచరణలో చాలాసమస్యలకు వర్తించుతుంది. అయితే పరిశ్రమలకు సంబంధించిన కొన్ని సమస్యల పరిష్కారానికి ఇప్పటికే కొన్ని సంఘాలున్నవి